ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 197 శుక్రవారం 25-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## గర్భిణి అనుమానాస్పద మృతి

**భార్య మృతదేహంతో 3 రోజులు ఇంట్లోనే భర్త**

**స్థానికులు గమనించడంతో పరారీ**

**బెంగళూరు, జూలై 24:** బెంగళూరు నగర పరిధిలోని హెణ్ణూరు థణిసంద్రలో ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమె మృతదేహంతో భర్త ఇంట్లోనే మూడు రోజులపాటు గడిపాడు. ఆ ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు గమనించారు. దీంతో బుధవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం, ఆయన భార్య సుమన్ ఆ ఇంట్లో నివసించేవారు. శివం పెయింటింగ్ పనులు చేసేవాడు. మూడురోజుల కిందట సుమన(22) అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆ రోజు శివం పనుల కోసం బయటకు వెళ్లాడు. భార్య మృతిచెందాక పనులకు వెళ్లాడా, ఆయన వెళ్లాక ఆమె మృతిచెందిందా అన్నది స్పష్టత లేదు. కానీ ఆ మరుసటి రోజు భార్య మృతదేహం వద్దే శివం గడిపినట్టు, అక్కడే మద్యం సేవించి, భోజనం చేసిన అనవాళ్లు ఉన్నాయి. మూడో రోజు బుధవారం ఇంటి నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు ఆ రోజు మధ్యాహ్నం ఇంట్లోకి వెళ్లగా.. శివం ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోయాడు.



# రేవంత్ టీమ్ భేష్!

## కులగణనపై అద్భుతంగా పని చేశారు

**దేశానికే ప్రామాణికంగా తీర్చిదిద్దారు**

**సొంత కులం ఒత్తిడిని అధిగమించి సీఎం సాహసం**

**ముఖ్యమంత్రిపై రాహుల్, ఖర్గే ప్రశంసల వర్షం**

**రిజర్వేషన్లపై 50% సీలింగ్ ఎత్తేయడం ద్వారా హిందూత్వ రాజకీయాలు ధ్వంసం: రాహుల్**

**దేశవ్యాప్త కులగణన రాహుల్ సాధించిన విజయం**

**సామాజిక న్యాయం 2.0 మొదలైంది: ఖర్గే**

**న్యూఢిల్లీ, జూలై 24:** తెలంగాణలో విస్తృత స్థాయిలో, శాస్త్రీయంగా, అర్థవంతంగా కులగణన జరిపిన తీరు దేశానికే ప్రామాణికంగా నిలిచిందని కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, ఆయన బృందాన్ని ప్రశంసించింది. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పేరిట నిర్వహించిన కులగణన గురించి రేవంత్ గురువారం ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర పార్టీ నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణలో కులగణన జరిపించాలన్న ఆలోచనను రేవంత్‌రెడ్డి కులం వాళ్లు మెచ్చక పోవచ్చునని తాను తొలుత భావించానని, కులగణన ఎలా జరిపిస్తారా? అన్న అనుమానాలు తనకుండేవని రాహుల్‌గాంధీ అన్నారు. అయితే, రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు తన అంచనాలను అధిగమించి, ముందుకు వచ్చి కులగణనను జరిపించారని కొనియాడారు. ఏ స్ఫూర్తితో కులగణన జరిపించాలని అనుకున్నామో అదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని నెరవేర్చారని ప్రశంసించారు. తెలంగాణలో కులగణన జరిపించిన తీరు సమాజంలో అందరికీ న్యాయం జరిగే దిశన ఒక మైలు రాయిగా నిలిచిందని అన్నారు. ఈ కులగణనను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని, బీజేపీకి ఇష్టమున్నా లేకపోయినా దేశ వ్యాప్తంగా జరిగే కులగణనకు ఇది కొలమానంగా నిలవబోతోందని చెప్పారు. తెలంగాణలో కులగణన ఎలా జరగాలో అధికారులు నిర్ణయించలేదని, ప్రజలందరికీ తలుపులు తెరిచి, ఏమేం ప్రశ్నలు అడగాలో అభిప్రాయాలు కోరారని, చివరకు 56 కీలక ప్రశ్నలు గుదిగుచ్చి వాటికి సంబంధించిన సమాచారం ప్రజల నుంచి సేకరించారని రాహుల్‌గాంధీ తెలిపారు. తమకు అవకాశం లభించలేదని ఎవరు చెప్పినా వారికి మళ్లీ సర్వేలో సమాచారం ఇచ్చే అవకాశాన్ని కొత్తగా కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం దగ్గర ప్రస్తుతం 21వ శతాబ్దం డేటా అందుబాటులో ఉందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరుడికి సంబంధించి ప్రభుత్వం తన అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకొనే అవకాశం ఈ సర్వేతో ఏర్పడిందని చెప్పారు. కులం, విద్య, ఆరోగ్యం అంశాల్లో వెనుకబాటుతనం స్పష్టంగా కనిపిస్తోందని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించేందుకు అవకాశం ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఏ రాష్ట్రానికీ తెలంగాణ మాదిరిగా ప్రతీ వ్యక్తికి సంబంధించి అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించగలిగిన శక్తి లేదని చెప్పారు. కులగణన అనంతరం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించుకోవడం తెలంగాణ వేయబోయే రెండో అడుగని రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత బిల్లును రాష్ట్రపతికి పంపిందని, కేంద్రంలోని బీజేపీ సర్కారు పచ్చజెండా ఊపడం లేదని చెప్పారు. 50 శాతం రిజరేషన్ల పరిమితిని ఎత్తేయడం ద్వారానే హిందూత్వ రాజకీయాలను విధ్వంసం చేయడం సాధ్యమవుతుందని ప్రకటించారు. బీజేపీ బిహార్‌లో కులగణన సరైన పద్ధతిలో జరిపించలేదని రాహుల్ అన్నారు. ప్రజలకు తమ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడం బీజేపీకి ఇష్టం లేదని చెప్పారు. ఓబీసీలు, దళితులు, ఆదివాసులు, ఇతర సాధారణ కులాల స్థితిగతులు కులగణనతో వెలుగులోకి రావడాన్ని బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో భూమి, ఇతర ఆస్తుల కన్నా చదువే సాధికారతకు ప్రధాన సంకేతంగా నిలిచిందని నిపుణుల కమిటీ చెప్పిందని రాహుల్‌గాంధీ ప్రస్తావించారు. హిందీ, ఇతర ప్రాంతీయ భాషలతో పాటు ఇంగ్లిషను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతల పిల్లలు ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో చదువుతున్నా నాయకులు మాత్రం ఇంగ్లీషును వ్యతిరేకిస్తారని చెప్పారు.

## గొడవలను మాకు వదిలేయండి

**రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి చేయండి**

**రాంచందర్‌రావుకు అమిత్ షా దిశానిర్దేశం**



హైదరాబాద్/కరీంనగర్, జూలై 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేపీ నేతల మధ్య ఉన్న సమస్యలను తాము చూసుకుంటామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. నేతల గొడవలను తమకు వదిలేసి రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాంచందర్‌రావు గురువారం అమిత్ షాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర పార్టీలో ఇటీవలి పరిణామాలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని జాతీయ నాయకత్వానికి వదిలేయాల ని అమిత్ షా చెప్పినట్లు బీజేపీ వర్గాల కథనం. బీజేపీకి సానుకూల వాతావరణం ఉందని తమ సర్వేల్లోనూ ఆ విషయం వెల్లడైందని అన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై క్షేత్రస్థారుల్లో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు: డీకే అరుణ**

బీఆర్ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు మరోసారి బహిర్గతమయ్యాయని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ ఫోన్ ట్యాపింగ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారని, ఇప్పుడేమో.. ట్యాపింగ్ జరిగి ఉంటే తనకు నోటీసులు వచ్చేవి కదా.. అని అంటున్నారన్నారు. గతంలో రేవంత్ చేసిన ఆరోపణలు నాటకమా..? లేక ఇప్పుడు బీఆర్ఎసతో కుదిరిన ప్యాకేజీ డీలే కారణమా..? అనే అనుమానం కలుగుతోందని ఒక ప్రకటనలో విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీని విమర్శించే హక్కు కాంగ్రెసకు, సీఎం రేవంత్‌కు లేదని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రతిపాదికన క్యాబినెట్‌లో చోటిచ్చి రిజర్వేషన్ల బిల్లుపై ప్రధాని మోదీని ప్రశ్నించాలన్నారు.

## మేడారం రైల్వే లైన్‌ను పరిశీలించండి

**కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఎంపీ ఈటల విజ్ఞప్తి**



**న్యూఢిల్లీ, జూలై 24:** మేడారం సమ్మక్క-సారక్క జాతరకు సదుపాయాల కల్పనలో భాగంగా రైల్వే లైన్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం పార్లమెంటులోని కార్యాలయంలో కేంద్ర మంత్రితో భేటీ అయి ఆయన వినతిపత్రం అందించారు. అలాగే విధి నిర్వహణలో ఉండగా మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అయోధ్య ఎక్స్ రోడ్డు వద్ద ఆర్వోబీ నిర్మాణం త్వరగా చేపట్టాలని ఈటల కోరారు.

## నకిలీ ఓట్లను అనుమతించేదే లేదు

**ఓటర్ల తొలగింపు అబద్ధం: సీఈసీ**

**బిహార్‌లో ప్రత్యేక సవరణకు సమర్థన**



న్యూఢిల్లీ, జూలై 24: బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ(ఎస్ఐఆర్)ను ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ గట్టిగా సమర్థించుకున్నారు. నకిలీ ఓటర్లు ఓటేయడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అసలైన ఓటర్లను తీసివేస్తున్నామన్న విపక్షాల ఆరోపణలను ఖండించారు. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అమలు చేయబోతున్నట్లు ఆయన తాజాగా ప్రకటించారు. అయితే కర్ణాటకలో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని.. నూరు శాతం రుజువులున్నాయని.. ఒక నియోజకవర్గంలో వందలు, వేల అదనపు ఓటర్లను చేర్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అయి తే నిరాధార ఆరోపణలు చేయొద్దని, రాజ్యాంగ సంస్థను బెదిరిస్తున్నారని ఈసీ ఆక్షేపించింది. కాగా, బిహార్లో ప్రత్యేక సవరణను నిరసిస్తూ ఇండియా కూటమి ఎంపీలు గురువారం పార్లమెంటు ద్వారం వద్ద వరుసగా నాలుగో రోజూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాహుల్ ఈసీపై విరుచుకుపడ్డారు. కర్ణాటకలో ఓ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. దీనిపై 90 శాతం కాదు.. నూరు శాతం రుజువులు చూపిస్తామని తెలిపారు. అయితే.. రాహుల్ చేసిన ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. నిరాధార ఆరోపణలు చేయడమే గాక.. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల కమిషన్‌ను ఆయన బెదిరిస్తున్నారని విమర్శించింది.

# నల్లబాలు ఇంటికి కేటీఆర్

**ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారు బెదిరింపులకు భయపడవద్దు**

**శశిధర్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు జరుపుకున్న కేటీఆర్**

**కేటీఆర్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు**

**హైదరాబాద్, జూలై 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతు నొక్కుతోందని, బెదరింపులకు భయపడవద్దని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధి పోచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్‌మీడియా కార్యకర్త శశిధర్‌గౌడ్ (నల్లబాలు) ఇంటికి కేటీఆర్ వచ్చా రు. సామాజిక మాధ్యమంలో సర్కారుకు వ్యతిరేకం గా పోస్టులు పెట్టారంటూ ఇటీవల శశిధర్‌గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం తన పుట్టిన రోజు సందర్భంగా శశిధర్‌గౌడ్ ఇంటికి వచ్చిన కేటీఆర్.. ఆయనతో పాటు భార్య స్ఫూర్తి, తల్లి విజయలక్ష్మిలతో మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకొన్నారు. ఇక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రజాసమస్యలపై స్పం దించిన వారిపై కేసులు పెట్టి, బీఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కేసులు పెట్టినా భయపడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించాలని, అందరికీ అండగా ఉంటామని భరోసానిచ్చారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే వివేకాందనగౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులున్నారు.



**తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్**

పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్, తల్లి శోభమ్మ ఆశీస్సులు అందుకున్నారు. భార్య శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి సిద్దిపేట జిల్లాలోని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న కేటీఆర్.. తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్.. కేటీఆర్‌ను ఆలింగనంచేసుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని తాజా పరిణామాలపై కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించారు. ప్రజల క్షేమం కోసం రాత్రింబవళ్లు పనిచేయాల్సిన అవసరముందని కేసీఆర్ కేటీఆర్‌కు సూచించారని సమాచారం. కాగా, తెలంగాణభవన్‌లో కార్యకర్తల మధ్య కేటీఆర్ భారీ కేక్‌ను కట్‌చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కేటీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని.. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కల్పించాలని ఆకాంక్షించారు.

## అత్యవసరమైతేనే సెలవు

**ఆర్ అండ్ బీ అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశం**



హైదరాబాద్, జూలై 24: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులను రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప సెలవులు తీసుకోవద్దన్నారు. జిల్లాల సూపరింటెండెంట్ ఇంజినీర్లు (ఎస్.ఈ) అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో ఈఈ, డీ.ఈ, ఏ.ఈల నుంచి ఎప్పటికప్పుడు రహదారులు, బ్రిడ్జిల పరిస్థితులను ప్రతి 3-4 గంటలకోసారి పర్యవేక్షిస్తూ, వివరాలు సేకరించాలన్నారు. ఈ విషయమై రాష్ట్ర స్థాయిలో ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ), చీఫ్ ఇంజినీర్‌లు పర్యవేక్షించడంతోపాటు తనకూ నివేదిక ఇవ్వాలన్నారు. కల్వర్టులు, బ్రిడ్జిలు, నిర్మాణంలో ఉన్న రోడ్లతోపాటు వాగులు పొంగే దగ్గర గల బ్రిడ్జిల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

### అనిల్ అంబానీ సంస్థలపై ఈడీ దాడులు

**న్యూఢిల్లీ, జూలై 24:** మూడువేల కోట్ల రూపాయల బ్యాంకు రుణ మోసం, నగదు అక్రమ చలామణీ కేసు దర్యాప్తులో భాగంగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కంపెనీలు, ఎస్ బ్యాంకుకు చెందిన 35 కార్యాలయాలపై దాడులు చేశారు.

# రేషన్ కార్డ్స్ పంపినోత్సవంలో కార్డ్స్ పంపిణీ లో ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్

## పేదోడి ఇంటికల నెరవేర్చడమే ప్రభుత్వలక్ష్యం



**తొలి సమయం ఇనుగుర్తి జులై 24**

పేదోడి ఇంటికలను నెర వేర్చడమే ప్రభుత్వలక్ష్యం అని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారుమండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన సమావేశంలో శాసనసభ సభ్యులు డాక్టర్ మురళి నాయక్ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్స్ పంపిణీ చేయడం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్కో హామీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారన్నారు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, రేషన్ కార్డ్ ప్రక్రియ అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది అని, ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డ్ అందేలా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గారు, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళీధర్, ఇనుగుర్తి ఎంపీడీఓ హరిప్రసాద్ గారు,కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము గారు, ఇనుగుర్తి పి ఏ సి ఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, దిశా కమిటీ మెంబర్ గుజునూరి బాబురావు.ఇనుగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి మరియు చిన్నాల కటయ్య, మహంకాళి రాము వల్లంల మురళి నాగేల్లి సుధీర్ మరియు స్థానిక నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 24**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నిం రాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడుతూ, వ్యాధులు వ్యాపిం చకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సర ఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధి కారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు.

# ఆషాడం అమావాస్య శ్రీ శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన వేడుక



**తొలి సమయం పెబ్బేరు**

పెబ్బేరు మండల కేంద్రంలో ఆషాడం అమావాస్య రోజు శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జన్మదిన సందర్భంగా పెబ్బేరు పట్టణం పిజెపి క్యాంప్ దగ్గర వెలసిన శ్రీశ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి, సుగురు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, బోనం అలంకరణ, పల్లకి సేవ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది.తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కుంకుమ కంకణాలు చౌడేశ్వరి దేవి ఆలయం దగ్గర భక్తులకు ఇవ్వడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు సాయంత్రం అమ్మవారి ఊరేగింపులో భాగంగా భజన మహిళల కోలాటం విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తాదులకు తోగుట వీర క్షత్రియ సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుగురు గ్రామ క్షత్రియ సంఘం పెబ్బేరు బిజెపి క్యాంప్ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రతిభ చాటిన తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ జూలై 24**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ మోడల్ స్కూల్ మైదానం కిన్నెరసాని లో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా.. తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, బి.జెడ్.సి రెండవ సంవత్సరం చదువుతున్న జి హాసిని 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించింది, ఎస్ ఉషారాణి ఎం ఎస్ సి ఎస్ మూడవ సంవత్సరం 3000 మీటర్లు 5000 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ఎంపికైనది, ఎం టాబు ఎంఎస్సీఎస్ మూడవ సంవత్సరం 800 1500 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ఎంపికవడం జరిగినది జరిగినది. ప్రతిభ చూపిన విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బోయిన ఝాన్సీ రాణి..ప్రతిభ చూపిన విజేతలకు, కళాశాల పిడి కొండమ్మకు అభినందనలు తెలియజేశారు.



# శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

### ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు అవ్వండి

### ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు ధన్యవాదములు తెలిపిన ఆలయ కమిటీ



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జూలై 25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . ఉదయం నుండి స్వామివారికి అభిషేకము, వస్త్రాలం కరణ, అష్టోత్రము , ఆకుపూజ హనుమాన్ చాలీసా వంటి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ దాసాంజనేయ స్వామి ఎంతో శక్తివంతుడని,కోరిని కోర్కెలు తీర్చే ఇష్టదైవమని ఆయనకు తమలపాకు దండ, సింధూరం సమర్పించిన ఎలాంటి కష్టాలు దరిచేరవుఅని, కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అలాంటి స్వామి సేవలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం జరుగుతుందని, ఆలయ నిర్మాణానికి దాతలు, భక్తులు, సహాయ సహకారాలు అందిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, నిర్మాణం పూర్తి కావడానికి సుమారు రెండు కోట్లు ఎస్టిమేషన్ అవుతుందని కావున దాతలు, భక్తులు గ్రామ ప్రజలు అందరూ మీ యొక్క సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా రామన్న (కేటీఆర్)జన్మ దినవేడుకలు



**తొలి సమయం ఇనుగుర్తి జూలై 24:**

ఘనంగా రామన్న జన్మదిన వేడుకలు ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ సెంటర్ లో టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఇనుగుర్తి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దార్ల రా%శీ%మూర్తి,చిన్నా తండా తాజా మాజీ సర్పంచ్ అరుణ హరిచందు, %ూూజూ% డైరెక్టర్ దీకొండ వెంకన్న, కేసముద్రం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలిమహేందర్ రెడ్డి, ఇనుగుర్తి బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న మరియు ఇనుగుర్తి ఎంపీటీసీ 1పింగిలి రజిత శ్రీనివాస్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పప్పుల వెంకన్న (108),పప్పుల వెంకన్న (టీచర్ ),గుండ్రపెల్లి దేవేందర్, గాడుదూల రాజన్న, పప్పుల యాకయ్య,దార్ల భాస్కర్ తమ్మడపల్లి రమేష్, బురా రజినీకాంత్,మంగ్యానాయక్, రాము, మధుసూదన్, యాకసాయిలు, నరేష్.సాయిలు, శ్రీకాంత్, అమీర్,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తొలి సమయం పెబ్బేరు**

పెబ్బేరు మండల కేంద్రంలోబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేశారు.కావున మాజీ మున్సిపల్ చైర్-పర్సన్, వైస్-చైర్మన్, మాజీ కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, మాజీ మార్కెట్ చైర్మెన్ లు, వైస్ చైర్మెన్ లు,డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు,డైరెక్టర్లు,మాజీ %వీూా, ూా.ు.జ% మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, బిసి,యస్సి, యఎస్టి,మైనారిటీ, మహిళా, యూత్,రైతు,కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,వివిధ కమిటీల అధ్యక్షులు అందరుపాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించాలి ఎమ్మెల్యే జారే



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట జూలై 24**

అశ్వారావుపేటనియోజకవర్గం దమ్మపేట మండలకేంద్రంలో వినాయక ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి సమావేశం నిర్వహించబడింది. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఇంటింటికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని చేరవేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రతి ఓటు చాలా విలువైనదని ప్రజల్లో విశ్వాసం పెంచేలా కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ అభిమానులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

## అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు జూలై 24**



బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మరియు టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు మరియు సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనకే చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అర్హులందరికీ 'గృహజ్యోతి' వర్తింపజేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**తొలి సమయం పెబ్బేర్**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఇంటికి మాసానికి 200యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో ప్రజా పాలనలో గృహ జ్యోతి కోసం దరఖాస్తు చేసుకొని ఇంకా లబ్ధి పొందని వారు ఎంతమంది ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా,1.26 లక్షల మంది అప్లై చేయగా ఇంకా 44 వేల మంది లబ్ది పొందడం లేదని విద్యుత్ అధికారులు బదులిచ్చారు.అయితే ఆ 44 వేల మందికి పథకం ఎందుకు కవర్ కాలేదో కారణాలను పేర్కొంటూ రిపోర్టు సమర్పించాల్సిందిగా ఆదేశించారు.వారిలో ఎంతమంది తప్పుడు యూఎస్సీఎన్ నెంబర్ కారణంగా పథకానికి దూరం అవుతున్నారని వివరాల్ని సమర్పించాలని ఆదేశించారు. ఒక్క అర్హుడు కూడా మిగలకుండా అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకో వాలన్నారు .జిల్లాలో శంకుస్థాపనకు నోచుకోని ఇంకా గ్రౌండ్ చేయని సబ్ స్టేషన్లు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ తెలుసుకున్నారు. గ్రౌండ్ చేయకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వేగంగా గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సబ్ స్టేషన్ లో నిర్మాణానికి సంబంధించి భూమి విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని ,అందుకు అనుగుణంగా రెవెన్యూ అధికారులు భూమిని కేటాయించడం జరుగు తుందని చెప్పారు.అదేవిధంగా నిర్మాణం ప్రారంభమై ఇంకా పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రాజశేఖర్,ఇతర విద్యుత్ శాఖ అధికారులు,రెవెన్యూ అధికారుల ు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

## కుమారి హనుమంతరావు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర్ జూలై 24**
సుజాతనగర్ మండలం ఈనెల 26 27వ తేదీన అశ్వరావుపేటలోని శ్రీ శ్రీ కళ్యాణ వేదిక లో జరుగుతున్న భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు పిలుపునిచ్చారుగురువారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబిర్ పాషా రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారుకావున సుజాతనగర్ నుండి 38 మంది ముఖ్య నాయకులు ఈ ప్రాంతం నుండి బయలుదేరి జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్య దర్శి తాళ్లూరి ధర్మారావు, లావుడియా గోపి, రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి పాపారావు, సిపిఐ నాయకులు పొదిల శ్రీనివాసరావు, ముక్కెర మురళి, తదితరులు పాల్గొన్నారు





# ఎడితెరిపి కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జాతీయ అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్



**తొలి సమయం హైదరాబాద్: జూలై 24 :**
ఎడితెరిపికురుస్తున్న వర్షాలకు ప్రజలు జాగ్రత్త గా ఉండాలని గురువారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ స్థానిక అన్నారు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో గత మూడు 03 రోజుల నుండి విస్తారంగా ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ప్రజలు, విద్యార్థులు, రైతులు,అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫారాలు, మీటర్లు, దగ్గర వెళ్లేముందు కాళ్లకు చేతులకు బ్లౌజులు ధరిస్తూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు, చెరువులు, బావులు,కుంటలు, బిర్జీల దగ్గరికి వెళ్ళకూడదు అని అన్నారు ముఖ్యంగా స్నేహితులతోటి కలిసి అందరూ వెళ్లి ప్రమాదానికి గురికాకూడదని దానికి తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు, ప్రమాదం అని తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి వారిని ఉపయోగించుకోవాలని అన్నారు,

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

**- సంక్షేమంలో దూసుకు వెళ్తున్న ప్రజా ప్రభుత్వం**

**- డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ - కుమార్ యాదవ్**



**నేటి సత్యం జూలై 24 మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య**
నర్సింహులపేట మండల కేంద్రంలో ఈరోజు మాట్లాడుతూఇందిరమ్మ రాజ్యం తోనే ప్రతి ఇల్లు అభివృద్ధి చెందుతుందని డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందాలంటే పేదవారి ఇల్లు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యమని తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రం దివాలా తీసి నేడు అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని వారు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిమండలి అహర్నిశలు శ్రమిస్తూ సంక్షేమ పథకాలను అందించడంలో ముందంజలో ఉన్నదని తెలంగాణ రాష్ట్రం వైపు భారత దేశ చూపు పడిందని వారి పేర్కొన్నారు. భవిష్యత్తులో గులాబీ పార్టీ కనుమరుగవడం ఖాయమని వారు తెలిపారు. కుటుంబ కొట్లాటలో అవినీతిమయంలో గులాబీ లీడర్లు సతమతమవుతున్నారని అది చూసి తట్టుకోలేకనే ప్రజా ప్రభుత్వం పై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎన్ని చేసిన ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తారని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా డోర్నకల్ నియోజ కవర్గంలో ప్రతి గ్రామంలో ఎగరవే స్తామని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా కొన్ని వందల కుటుంబాలకు రేషన్ కార్డు వ్యవస్థను మళ్ళీ ప్రజా ప్రభుత్వం ద్వారా డోర్నకల్ నియో జకవర్గ శాసన సభ్యులు రామచంద్రనాయక్ చేతుల మీదుగా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందుతుందని వారు తెలిపారు. ఎవరు అధైర్య పడవద్దు అని పేద వారికి సంక్షేమ అందించడం కోసం అహర్నిశలు కష్టపడి ముందుకు సాగుతామని అనిల్ పేర్కొన్నారు.

# పెన్షన్ అదాలత్ వర్క్ షాప్ నిర్వహణ

**- వనపర్తి జిల్లా కలెక్టర్ అధర్స్ సురభి**

**- ప్రభుత్వ పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరులో ఉన్న పెండింగ్ సమస్యలపై ఈనెల 25న**

**మహబూబ్ నగర్**
జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా.పెన్షన్ అదాలత్ వర్క్ షాప్నిర్వహణ- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లోని ప్రభుత్వ పెన్షన్ దారులకు సంబంధించిన వివిధ రకాల పెన్షన్. జిపిఎఫ్. అకౌంట్ కు సంబంధించిన పెండింగ్ సమస్యలు పరిష్కరించడానికి రేపు శుక్రవారంఉదయం 10:30 కు సాయంత్రం 5:00 వరకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అందరూ జిల్లా కలెక్టర్లు సంబంధించినఆడిట్ ఆఫీసర్లు. కోసా కోశాధికారులు. అకౌంట్స్ మరియు ఆడిట్ జనరల్ అధికారులు ఈవర్క్ షాప్ లో పాల్గొని పెన్షన్ దారులకు పెండింగ్ సమస్యల ను పరిష్కరించానున్నారు. పెన్షన్ సంబంధిత వ్యాజ్యాలను తగ్గించడం దీని లక్ష్యంఅని చెప్పారు. వర్క్ షాప్ సందర్భంగా అర్హత కలిగిన పెన్షనర్లు. చందాదారులకు పెన్షన్ చెల్లింపు ఆర్డర్లు పంపిన



చేయబడతాయి

# శనివారం దిశా సర్వసభ్య సమావేశం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 24**
శనివారం 26వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

# కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ




**తొలి సమయం నర్సింహులపేట మండల కేంద్రం :జూలై 24:**
KTR జన్మదిన సందర్భంగా సీనియర్BRS పార్టీ నాయకుడు కాజ మియా నాయకత్వంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినBRS శ్రేణులు ఈ కార్యక్రమంలో బొమ్మగాని వెంకన్న కొండ బత్తిని రమేష్ ఆకుతోట జ్ఞానేశ్వర్ గండి సతీష్ కొమిరి మంగమ్మ ధర్మారపు భారతమ్మ గౌని సాగర్ చౌడారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బయ్యారం మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యేటన



**తొలి సమయం, ఇల్లందు.జూలై ,24.**
బయ్యారం మండలం పర్యటనలో భాగంగా పలు గ్రామాలలో ఇందిరమ్మ భూమి పూజ చేసి పలు కుటుంబాలను పరామర్శించి, మీ కుటుంబాలకు పార్టీ తరపున అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య. ఈ కార్యక్రమం తోపాటు రామ గుండాల నుండి మహబూబాద్ వరకు ఆర్టీసీ బస్సు ఎమ్మెల్యే గారిచే ప్రారంభం. వారి వెంట పాల్గొన్న ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## టేకులపల్లి సిఐగా బత్తులసత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ

**తొలి సమయం, ఇల్లందు.జూలై, 24.**




ఇల్లందు నియోజకవర్గ ,టేకులపల్లి మండలం ఎస్ హెచ్ ఓ గా బత్తుల సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు. శాంతి భద్రతలకు ఎవరైనా విగాథం కలిగిస్తే సహించేది లేదని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

## ప్రాథమిక పాఠశాల ను ఎమ్మెల్యే కోరం గారు ఆకస్మిక తనిఖి.



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 24.**
బయ్యారం మండలం పర్యేటనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళ శంకుస్థాపనకు టేకులగూడెం గ్రామం వెళ్ళిన ఎమ్మెల్యే కోరం కనకయ్య . గ్రామంలో ఉన్న ప్రాధమిక ఫాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసారు..ఫాఠశాలలో చదువుతున్న విధ్యార్ధుల వివరాలు అడిగి తెలుసుకొని ,శిధిలా వస్థలో ఉన్న గదులను తొలగించి, తక్షణమే నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చెయాలని అధికారులను ఆదేశించారు. పల్లెప్రగతే దేశానికి వెన్నుముఖ అని వివరించారు.

## 2028లో. మళ్లీ కేసీఆర్ సీఎం అయ్యేంతవరకు పార్టీ శ్రేణులు పని చేయాలి

**జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్.**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 24.**
మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని, భద్రాద్రి జిల్లా ఇల్లందులో భారత రాష్ట్ర సమితి శ్రేణుల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో, ఇల్లందు ప్రభుత్వం వైద్యశాలలో రోగులకు పాలు పండ్లు పంపిణీ తో పాటు ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కను నాటారు.. అనంతరం స్థానిక ఐతా కాంప్లెక్స్ లో పార్టీ శ్రేణుడు ఆధ్వర్యంలో .. తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం కేటీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు... ఈ సందర్భంగా నాయకుడు రాజేందర్ మళ్లీ కెసిఆర్ సీఎం అయ్యేంతవరకు పార్టీ శ్రేణులు పనిచేయాలని తెలిపారు.

## గర్భిణీ స్త్రీకి O+ve రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న వనపర్తి జిల్లా కు చెందిన భానుప్రకాష్

**రక్తదానం -ప్రాణదానం. వనపర్తి జిల్లా యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ సాయి తేజ**



**తొలి సమయం వనపర్తి జులై 24**
ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి ఒకరు రక్తదానం చేయడం వల్ల 3 ప్రాణాలను కాపాడవచ్చులి భానుప్రకాష్ మరియు లోకేష్ ను అభినందించిన కుటుంబ సభ్యులు మరియు యువశక్తి ఫౌండేషన్ ధన్యవాదాలు తెలియజేశారు

## 20వ వార్డ్‌లో తడి-పొడి చెత్త అవగాహన



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 24.**
ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సూచన మేరకు ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో 20వ వార్డ్ స్టేషన్ బస్తి లో తడి – పొడి చెత్త వేరుచేయు ప్రక్రియ అవగాహన కార్యక్రమం జరిగినది కార్యక్రమంలో 20వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మొగిలి లక్ష్మి,ఈసం లక్ష్మణ్,శివ, శానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య,వార్డ్ ఆఫీసర్ బంపర్,జవాన్ కళ్యాణ్,ఆర్.పి లు సునీత,సూర్యనాగ,ఉమాదేవి,సుజాత,శ్రీదేవి,రాములమ్మ,సత్యవతి శానిటరీ సిబ్బంది సురేష్,వరలక్ష్మి,రెడ్డి,కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలి

**తొలి సమయం వనపర్తి జులై 24**



ఇచ్చే
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు గారికి రైతుల సమస్యలు పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి ఆంక్షలు లేకుండా , కాంగ్రెస్ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకారము మరియు కాంగ్రెస్ ఎలక్షన్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు చాలామంది రైతులకు మాఫీ కాలేదు తక్షణమే మాఫీ చేయాలని అదేవిధంగా ఈ సీజన్లో చాలామంది రైతులకు రైతు భరోసా రాలేదు కావున , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఇట్టి విషయాన్ని దృష్టి సారించి వెంటనే రానటువంటి రైతులకు రైతు భరోసా వెయ్యాలి వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందో దాన్ని వెంటనే అమలు చేయాలి అదేవిధంగా కవులు రైతులకు రైతు భరోసా చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించి,తక్షణమే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి, అదేవిధంగా సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందజేయాలని పళ్ళతోట రైతులను ఆదుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి బిజెపి జిల్లా నాయకులు కొత్త కాపు మాధవ రెడ్డి రామన్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి వినోద్ గౌడ్ కోటేశ్వర్ రెడ్డి వై కొండారెడ్డి బిజెపి పెబ్బేర్ రూరల్ మండలాధ్యక్షుడు నాగరాజు యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు కృష్ణ కొత్తకోట మాజీ టౌన్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అమర్నాథ్ జ్ఞానేశ్వర్ యాదవ్ సోషల్ మీడియా కన్వీనర్ నితిన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఉపాధ్యాయ, విద్యా రంగ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**పిఆర్‌సి ని వెంటనే అమలు చేయాలి - బదిలీలు, పదోన్నతులను వెంటనే చేప్టాలి**



**తొలి సమయం, ఇల్లందు. జూలై, 24.**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొదటి దశ కార్యక్రమంలో యు ఎస్ పి సి ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయము నందు డిప్యూటీ తాసిల్దార్ గారికి నిరసన తెలిపి పెండింగ్ సమస్యలు అన్నిటిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీతాసిల్దార్ గారికి మెమోరడం ఇవ్వడం జరిగింది ఈ నిరసన కార్యక్రమం లో ఈఎస్పిసి జిల్లా నాయకులు గుగులోత్ భాగ్య రావుగారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారి 2 సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని పిఆర్సి నివేదికను వెలువరించి వెంటనే జులై 2023 నుండి పిఆర్సి ప్రకటించాలి ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు షెడ్యూలు ప్రకటించాలి. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. 5571 పిఎస్ హెచ్ఎం పోస్ట్ ప్రకటించాలి గిరిజన సంక్షేమ శాఖలో ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతి కల్పించాలని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని డీఎస్సీ 2023 ఉపాధ్యాయుల పాత పెన్షన్ వర్తింప చేయాలి. జీవో నెంబర్ 25 ను సవరించాలనీ ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు 40 మంది పిల్లలు దాటితే ఐదుగురు టీచర్లు ఉండేలాగా పాఠశాలను బలవబోధయం చేయాలి. పెండింగ్లో ఉన్న డి ఎ లను ప్రకటించాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలి బేసిక్ పే ప్రకటించాలి.మోడల్ స్కూల్ టీచర్స్ కు 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలి కులగణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమినేషన్ ఇవ్వాలి ఆగస్టు 1వ తేదీన భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు ఆగస్టు 23న హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి వెంకట్రా ,ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు గారు, ఉపాధ్యక్షురాలు డిబికె పూర్ణిమ గారు, జయరాజు గారు యుటిఎఫ్, టి పి టి ఎఫ్ బి శివ గారు జిల్లా కౌన్సిలర్, డి ఈశ్వర్ గారు జిల్లా కౌన్సిలర్, టిపిటిఎఫ్ ఉపాధ్యక్షులు బి రాజారత్నం టి పి టి ఎఫ్ , ఎల్ కిషన్ టి పి టి ఎఫ్ ఉపాధ్యక్షులు ఏ రాంబాబు గారు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు, కే వెంకటేశ్వర్లు యుటిఎఫ్ పాల్గొన్నారు.

## పాఠశాలలో వసతి గృహాలలో విద్యార్థులకు సజనల్

# వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**తొలి సమయం వనపర్తి జులై 24**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాల్లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్ర వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్ తో సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశు భ్రత వాతావరణం కల్పించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయించాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా నిల్వ నీరు, పాత టైర్లు, కుండలు ఏవైనా ఉంటే వాటిని తీసివేయాలన్నారు. అదేవిధంగా పాఠశాలల, వసతి గృహాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఉంటే క్లీనింగ్ చేయిం చాలని చెప్పారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల, వసతి గృహాల్లో వంట చేసే వారికి టైఫాయిడ్ వైడల్ టెస్ట్ చేయించాలని, ఇందుకోసం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్యాంపస్ లకి వస్తారని వారికి సహకరి ంచాలని చెప్పారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో సిక్ రూమ్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వారానికి ఒకసారి రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి పరిశు భ్రతను పర్యవేక్షించాలన్నారు. ప్రతి హాస్టల్లో భోజనాన్ని నాణ్యతను పరిశీలించేందుకు ఒక సూపర్వైజర్ ఉండాలని లేకపోతే నియామకం చేయాలని, ఈ బాధ్యత ఆయా రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్ పైనే ఉందని చెప్పారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో మెస్ కమిటీలు ఉండాలని, తప్పనిసరిగా కమిటీలకు చెందిన విద్యార్థుల సంతకాలు స్టాక్ రిజిస్టర్ లో ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు వినియోగించే బియ్యం, ఇతర పదార్థాలు నాణ్యమైన వైతేనే వినియోగించాలని లేదంటే రిటర్న్ పంపించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు తప్పనిసరిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కున్న తర్వాతనే భోజనం చేసేలా వారికి సబ్బు అందుబాటులో ఉంచాలని అవగాహన కల్పించాలని సూచించారు.

**వన మహోత్సవం లక్ష్యాలను సాధించాలి**

జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని స్కూల్స్, కాలేజ్ లు పబ్లిక్ ప్లేసెస్ లో మొరింగా (మునగ) సహా ఇతర న్యూట్రిషన్ మొక్కలు నాటాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఊరికి రెండు చివర్ల రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అనర్హులకు లబ్ధిదారుల జాబితాలో చోటు ఇవ్వవద్దని, అలాంటి ఘటనలు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఇళ్ల నిర్మాణంలో గ్రౌండ్ చేయడం వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీటికి సంబం ధించి గ్రామాల్లో పరిశుభ్రమైన తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా క్లీన్ చేసి ఉంచుకోవాలని, ట్యాంకుల వద్ద క్లీనింగ్ రిజిస్టర్ పెట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా డెంగ్యూ కేసులు వస్తే జాగ్రత్తలు తీసుకొని ఇతరులకు వ్యాప్తి చెందకుండా సంబంధిత ఏరియాలో అప్రమత్తమై జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు .సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**- యు.ఎస్.పి.సి తేదీ 24.07.2025 న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

**తొలి సమయం పెద్ద వంగర జులై 24**
(యు.ఎస్.పి.సి) దశలవారీ ఆందోళనా కార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ పెద్ద వంగర మండల కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మండల తహసీల్దారు కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యు.ఎస్.పి.సి జిల్లా బాధ్యులు సోమారపు ఐలయ్య, ఎర్ర వెంకన్న, గోడిశాల దేవదాస్, పెండ్లి రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు ఉండేలా చూడాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెట్టి, బడి ఈడు పిల్లలు ప్రైవేటుకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయా లన్నారు.



పెండింగ్ బిల్లులు, కరువు భత్యాన్ని వెంటనే చెల్లిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనర్ బెనిఫిట్స్ ను విడుదల చేయాలన్నారు. పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని కోరారు. 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలతో పాటు జి.హెచ్.ఎం, ఎస్.ఎ, పి.ఎస్.హెచ్.ఎం పదోన్నతులకు షెడ్యూల్ ను విడుదల చేయాలని, 5571 పి.ఎస్.హెచ్.ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని (ఇ హెచ్ ఎస్) మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలన్నారు. మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలను, కెజిబివి,యు.ఆర్.ఎస్, సమగ్రశిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి పెద్ద వంగర తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ పెడరేషన్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్ మండల బాధ్యులు చంద్రగిరి ప్రభాకర్, జంగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తొలి సమయం పరువు జులై 24**
రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని తొర్రూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మంగళపల్లి వినయ్ కుమార్ ఆధ్వర్యంలోద ంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో ఉన్నటువంటి అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారుఅనంతరం ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. భోజనం ఏర్పాటు కూడా చేశారు.అందరూ కేటీఆర్ మనస్పూర్తిగా జన్మదిన ఆశీస్సులు తెలిపారు. నిండు నేరేళ్లు వర్ధిల్లాలి అని దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ %దీ=ూ% పార్టీ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ ,ధర్మారావు నాగయ్య,మహంకాళి మల్లేష్ , గుడెల్లి దయాకర్ తదితరులు పాల్గొన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# మానవత్వం చాటిన కాంగ్రెస్ యువనాయకుడు



**తొలిసమయం కొత్తగూడ జులై 24**
వర్షాకాలంలో వ్యవసాయ పనుల కోసం వెళుతున్న మహిళలకు అవసరమైన సహాయం అందిస్తూ, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బానోత్ దేవేందర్ మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం కొత్తగూడ మండలంలోనిముష్మి గ్రామానికి చెందిన బానోత్ దేవేందర్ ముష్మి, ముష్మి తండా, బొత్తావని గూడెం గ్రామాల్లో వరి నాటులో నిమగ్నమైన మహిళలకు పాల్థిన్ కవర్లు పంపిణీ చేశారు. తడిచిపోవకుండా ఉండేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని వర్షంలో పని చేస్తున్న మహిళలు సురక్షితంగా ఉండాలని, చిన్న సాయమేనైనా వారి కోసం చేయాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు దేవేందర్ అన్నారు.అనంతరం దేవేందర్ ను మహిళలు మండల ప్రజలు అభినందనలు తెలిపారు

# గుంజేడు ముసలమ్మ దేవాలయం ఆవరణలో కొండచిలువ కలకలం

### కోళ్ల యజమానికి తృటిలో తప్పిన ప్రమాదం

**తొలిసమయం కొత్తగూడ జులై 24**
గుంజేడు ముసలమ్మ దేవాలయం జాతర ప్రాంగణంలోని ఆలయానికి ఎదురుగా ఉన్న కోళ్ల దుకాణంలో ఓ భారీ కొండచిలువ ప్రవేశించి రెండు కోళ్లను తిని హల్‌చల్ చేసింది .మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రనికి చెందిన కోళ్ల యజమాని యాకూబ్ ప్రతిరోజులాగే జాలిని తీస్తూ కోళ్లను బయటకు తీస్తుండగా.. .ఒక్కసారిగా పాము దూకుతుంది."ఆమ్మో బాబోయ్... పెద్ద పాము!" అంటూ అరుస్తూ పరుగులు తీసిన యజమాని, తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు.విషయం ఆలయ ప్రధాన పూజారి తోలేం వెంకన్న కు తెలియజేయగా, ఆయన అది కొండచిలువ అని గుర్తించి వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.వెంటనే స్పందించిన అటవీ అధికారి వజహాత్ ఆధ్వర్యంలోస్ట్రైకింగ్ ఫోర్స్ శివ సంఘటన స్థలానికి చేరుకొని, దాదాపు అరగంట శ్రమించి చాకచక్యంగా భారీ కొండచిలువను పట్టుకుని, అటవీ ప్రాంతంలో వదిలేశారు.స్థానికుల మాటల్లో యాకూబ్ పాషాకు త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పిందాని దేవాలయానికి



వచ్చిన భక్తులంతా ఊపిరి పీల్చుకున్న ఈ సంఘటన, గుంజేడు ప్రాంతంలో సంచలనం రేపింది.

# విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**- ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**తొలి సమయం వరంగల్ జూలై 24**
హనుమకొండ హాస్టల్ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. తరగతులు సందర్శన సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడగా తమకు మరికొన్ని పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందని విద్యార్థులు చెప్పడంతో వెంటనే పాఠ్య పుస్తకాలు అందించాలని ఎంఈవో ను ఆదేశించారు. మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. స్టోర్ రూంలో ఉన్న నిత్యావసరాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశార. భోజనశాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్టోర్ రూమ్ లో సరిపోను నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలన్నారు. కూరగా యలను ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజన పదార్థాలు తాజాగా, వేడిగా, రుచికరంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం ను ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ, దామెర ఎంపీడీవో కల్పన, ఏటిడివో రూపాదేవి, ఏవో నాగ సాగర్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర

**తొలి సమయం వరంగల్ జూలై 24**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ "కేటీఆర్ నిండా నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ, ప్రజల సేవలో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను. ఈలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ఆయన ప్రజా జీవితంలో మరింత వర్ధిల్లాలి" అని తెలిపారు.

## నిరుపేదలకు బట్టల పంపిణీ చేసిన జనయేత్రి ఫౌండేషన్

**తొలి సమయం వరంగల్ జూలై 24**



జనయేత్రి ఫౌండేషన్ వరంగల్ ట్రై సిటీస్ ఆధ్వర్యంలో, వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నివసించే పూరి గుడిసె వాసులకు, నిరుపేదలకు పాత బట్టల (%శీశ్రీ౯ ఎశ్రీశ్ట్రవం%) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రహీమ్ ఖాన్, సభ్యులు తాహర్, మురళి, కుమ్మరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొని, సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## కేటీఆర్ పుట్టినరోజు మైదాన్‌లో ఘనంగా వేడుకలు



**తొలి సమయం వరంగల్ జూలై 24**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకొని, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచం మైదాన్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు నిర్వహించగా, కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ "కేటీఆర్ గారు ఈ తరం యువతకి మార్గదర్శి. ఆయన దూరదృష్టి, ప్రజల పట్ల నిబద్ధత రాష్ట్ర అభివృద్ధికి పునాది. ఆయన మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం" అన్నారు.వేదికపై కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమకొండలో హజ్రత్ సయ్యద్ సిద్ధిక్ అలీ షాహ్ భాషా షహీద్,హజ్రత్ రెహమత్ అలీ షాహ్ షహీద్ ఉర్స్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి



**తొలి సమయం వరంగల్ జూలై 24**
హనుమకొండ హజ్రత్ సయ్యద్ సిద్ధిక్ అలీ షాహ్ భాషా షహీద్ (రహ్మతల్లాహ్ అలేహ్), హజ్రత్ సయ్యద్ రెహమత్ అలీ షాహ్ షహీద్ (రహ్మతల్లాహ్ అలేహ్) ఉర్స్ ఉత్సవాలు జులై 22, 23 తేదీలలో ఆధ్యాత్మికంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి.జులై 22న దర్గా పీఠాధిపతి ఖలీల్ అలీ షాహ్ ఖలందర్ రిఫాయ్ ఆధ్వర్యంలో సందల్ కార్యక్రమం శోభాయమానంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఖవాలీ కార్యక్రమాలు, లంగర్ (అన్నదానం) నిర్వహించబడ్డాయి.జులై 23న ఉర్స్ ఉత్సవాలు విశేష భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. అన్ని మతాల ప్రజలు ఈ దర్గాను సందర్శించి, ఏకత్వ సౌహార్దాన్ని చాటారు. ఉత్సవాల నిర్వహణలో స్థానిక మత సంఘాలు, కమిటీలు సమిష్టిగా వ్యవహరించి సహకరించాయి.భక్తుల సౌకర్యార్థం సందల్ రోజున ప్రత్యేకంగా లంగర్ ఏర్పాటు చేయగా, ఉర్స్ రోజున కూడా అన్నదానం కార్యక్రమం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వాహకుల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మన్ అలీ ముర్తుజా (తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖలో సంయుక్త రిటైర్డ్ డైరెక్టర్) కమిటీ సభ్యులు ఆసిఫ్ రెహమాన్,మహమ్మద్ హబీబ్ రహమాన్,మహమ్మద్ అబ్దుల్ జాకీర్,మొహమ్మద్ ఖలీల్, మహమ్మద్ సాజిద్ స్థానిక ప్రజలు భక్తులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెద్ద ముప్పారం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే



**తొలి సమయం దంతాలపల్లి జూలై 24 2025:**
దంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ డంతాలపల్లి మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో ఇటీవల ప్రాణాలు కోల్పోయిన పలు కుటుంబాలకు మానవీయత్వంతో పాటు సానుభూతిని వ్యక్తపరిచేందుకు ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ స్వయంగా పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి,వారి సమస్యలను సమీక్షిస్తూ అవసరమైనంత వరకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజాన్సీలో హై అలర్ట్

### మండలాల ప్రజలకు గట్టి హెచ్చరికలు




**తొలిసమయం కొత్తగూడ 24 జులై**
ఏజాన్సీ కొత్తగూడ, గంగారం మండలాల్లో ప్రస్తుతం పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ వారం రోజుల్లో వర్షపాతం ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతేనే ఇంటి నుంచి బయటకు రావాలని ఏజాన్సీ మండలాల్లో హై అలర్ట్ ప్రకటించిన గూడూరు సీఐ సూర్య ప్రకాష్.గురువారం కొత్తగూడ,గంగారం మండల అధికారుల ఆధ్వర్యంలో తహశీల్దార్ రాజు,ఎస్సై రవి కుమార్, ఎంపీడీఓ రోజారాణి,మున్వర్ బేగ్, ఆర్ ఐ పరమేష్ ఆధ్వర్యంలో వాగులు దాటకుండా గ్రామపంచాయతీ సహకారంతో ట్రాక్టర్లను అడ్డుపెట్టించారు. కోమట్లగూడెం వద్దప్రమాదకరంగా మారిన కల్వర్ట్ పై ఇసుక బస్తాలు వేయించి, ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేయించారు.వాగులు వచ్చేటప్పుడు దాటేందుకు ప్రయత్నించొద్దని, చేపల వేటకు వెళ్లకూడదని మండలాల ప్రజలకు గట్టి హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ ఈసం రామ, పోలీస్ కానిస్టేబుల్,రెవిన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన డ్రోన్ ఆవిష్కరణ



**తొలి సమయం దంతాలపల్లి జూలై 24 2025:**
దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ (%ఖీూా%) ఆధ్వర్యంలో నూతనంగా సేకరించిన వ్యవసాయ డ్రోన్‌ను ఈరోజు ఘనంగా ఆవిష్కరించారు ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ రైతులకూ అందించాలనే దిశగా %ఖీూా%లు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. ఈ డ్రోన్ వాడకం ద్వారా పురుగుమందుల చల్లడం, విత్తనాల చల్లింపు వంటి వ్యవసాయ పనులు వేగంగా మరియు ఖర్చు తగ్గిస్తూ పూర్తిచేయవచ్చు," అని తెలిపారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రతినిధులు ఈ డ్రోన్ ప్రయోజనాలను వివరించారు. దీని ద్వారా రైతుల ఉత్పాదకతను మెరుగుపరచడమే తమ లక్ష్యమని వారు చెప్పారు.

# ఐక్యత అంటే తిట్టిపోయడమే కాదు..!

**హైదరాబాద్:** అవిశ్వాసం ముగిసిన తరవాత...పార్లమెంట్ సమావేశాలు ముగుస్తాయి. మళ్లీ యధావిధిగా మోడీ తన కార్యక్రమాలతో ముందుకు సాగుతారు. పార్లమెంటులో విపక్షాల ప్రశ్నలకు, ప్రస్తావనలకు కూడా సమాధానం రాకపోవచ్చు. ఎదురుదాడితో మోడీ సమాధానం చెబుతారని ఇప్పటికే సంకేతం ఇచ్చారు. లోక్‌సభలో ఇండియా కూటమి సభ్యులు ఎంతగా ఐక్యత ప్రదర్శించినా..మౌనముని మోడీ తన మనసులో నాటుకున్న భావజాలం నుంచి బయటపడకపోవచ్చు. ఇటీవల దేశవ్యాప్తంగా వానలు, వరదలు ముంచెత్తాయి. మణిపూర్ లో జాతుల ఘర్షణలు, హర్యానాలో విద్వేష జ్వాలలు ప్రజ్వరిల్లాయి. ఇప్పుడున్న విషమ పరిస్థితులలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ అంశాలపై దృష్టి సారించలేదు. చర్చించడానికి అవకాశం కూడా రాలేదు. ఇక ఉన్న కొద్దికాలంలో వస్తాయన్న ఆశకూడా లేదు. ఈ క్రమంలో ఇండియా కూటమి ఐక్యత మరింత బలపడితే తప్ప బిజెపి ప్రభుత్వంలో చలనం రాకపోవచ్చు. పార్లమెంట్ సమావేశాల్లో ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలో చేరిన ప్రతిపక్షాలన్నీ ఐక్యంగానే కనిపించడం ఒక కీలక పరిణామం. అయితే ఈ ఐక్యత ఇకముందు కూడా ఉంటుందా అన్నది కూడా ముఖ్యం. మణిపూర్ విషయం లోనూ, అవిశ్వాస తీర్మానం విషయంలోనూ విపక్షాలు సమైక్యంగానే వ్యవహరించాయి. ఇకపోతే సుప్రీం తీర్పుతో మళ్లీ లోక్‌సభలో అడుగు పెట్టిన రాహుల్ గాంధీ మణిపూర్ ఘటనపై బుధవారం లోక్‌సభ వేదికగా కాంగ్రెస్ పక్షాన గట్టిగానే మాట్లాడారు. మోడీని రావణుడితో పోల్చారు. ఇది ఓ రకంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మస్థయిర్యం నింపేదే. గుజరాత్ కోర్టు శిక్ష విధించడం ఆ వెంటనే రాహుల్‌పై లోక్‌సభలో అనర్హత వేటు పడడం, బంగళా ఖాళీ చేయించడం ద్వారా రాహుల్‌కు ప్రజల్లో కొంత సానుభూతి కల్పించాయి. భారత జోడో యాత్ర, ఆయనకు సూరత్ కోర్టు శిక్ష విధించడం రెండూ రాహుల్‌కు ప్రజల్లోనూ, ప్రతిపక్ష కూటమి లోనూ కొంత ఆమోదయోగ్యత కలిగిన నేతగా ఆదరణ దక్కింది. అయితే ఏం లాభం ..తను మాట్లాడింది మాట్లాడిన రాహుల్ ఆ తరవాత సభనుంచి వెళ్లి పోయారు. నిజంగా శ్రద్ద ఉంటే సభలోనే ఉండి సమస్యపై శ్రద్ద పెట్టాల్సిన రాహుల్ మంత్రి స్మృతి ఇరానీ తన ప్రసంగం ప్రారంభించగానే సభను వీడారు. ఇది నాయకుడి లక్షణం కాదు. బలపడడం అంటే కేవలం మోడీని తిట్టడమే కాదు. దేశంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై పోరాడాలి. ఎంతగా అంటే మోడీ నోరు మెదిపేలా పోరాడాలి. ఈ తొమ్మిదేళ్ల మోడీ పాలనను గమనిస్తే.. దేశ రాజకీయాల తీరుతెన్నులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. మణిపూర్ లో హింసాకాండపై ప్రధానమంత్రి నోరు విప్పకపోగా మంటల్లో మండుతున్న ఆ రాష్ట్రాన్ని సందర్శించలేదు. ఇది ఓ రకంగా మోడీకి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ద్వారా ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్నాయని చెప్పుకున్నప్పటికీ ముఖ్యంగా తాము సంఘటితం అని చెప్పుకోగలగాలి. ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ప్రయత్నం చేయాలి. అది పార్లమెంటు బయటకూడా కనిపించాలి. ప్రజలకు విశ్వాసం కలిపించాలి. కేవలం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వరకే సంఘటితం అయితే...ప్రజలు నమ్మరు. తమ ఐక్యతను ప్రదర్శించేందుకు కేవలం సమావేశాలు..విమర్శలతో సరిపెడితే చాలదు. ఇదే సమయంలో ఢిల్లీలో పరిపాలనా సర్వీసులను కేంద్రం హస్తగతం చేసుకునేందుకు ఉద్దేశించిన బిల్లు పాసయ్యింది. ఇది ఓ రకంగా పట్టణాలపై పెత్తనానికి సహకరించే బిల్లుగా చూడాలి. ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని గట్టిగా ఎదుర్కోవడంలో విపక్షం విఫలం అయ్యింది. ఈ క్రమంలో భవిష్యత్‌లో రాజకీయ సమీకరణలు ఏ విధంగా ఉండబోతున్నాయన్నది ఇప్పుడు దేశంలో పెద్ద చర్చగా మారింది. విపక్షాలు మోడీని నిలువరిస్తాయా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఆయా పార్టీలు అనుసరించిన వైఖరిని బట్టి ఇది అర్థం అవుతుంది. ఇకపోతే త్వరలోనే పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగ బోతున్నాయి. అన్ని ప్రాంతాల్లో ఐక్యంగా పోరాడేలా విపక్షాలు కార్యాచరణ రూపొందించుకోవాలి. ప్రజామోద యోగ్యమైన అంశాలతో ప్రజల ముందుకు వెళ్లాలి. ప్రజాక్షేత్రంలోనే తమ బలాబలాలను తేల్చుకునేందుకు సిద్ధం కావల్సి ఉన్నది. దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పట్టుకుని ప్రజల ముందుకు వెళ్లాలి. కారణంగానే కావచ్చు...ప్రధాని మోడీ కూడా ప్రతిపక్షాల ఐక్యతపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత ప్రతిపక్షాలను ఎదుర్కోవడానికి మోడీ మరిన్ని ఎత్తులు వేయవచ్చు. ఈ క్రమంలోనే దేశంలో కాంగ్రెస్‌తో నిమిత్తం లేని, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులను పరోక్షంగా ప్రధాని మోడీ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ ఈ జాబితాలో ఉన్నారు. ఒడిషాలో బిజూ జనతాదళ్ కూడా ఈ జాబితాలో ఉంది. ఇకపోతే పరిస్థితులు బిజెపికి అంతగా అనుకూలంగా లేవు. అందుకు హిమాచల్, కర్నాటక ఫలితాలే ప్రబల నిదర్శనం. అలాగే 2019తో పోలిస్తే 2024 ఎన్నికలు కూడా బిజెపికి అంత ఈజీ కాకపోవచ్చు. ఇదంతా మోడీ నియంతృత్వ విధానాలే కారణంగా చెప్పుకోవాలి. ఆదానీ, అంబానీలను మోస్తూ..బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన వారి విషయంలో ఏమీ చేయక పోవడం కూడా కారణం కావచ్చు. 2024 ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ రాకపోతే మోడీని బిజెపి ఆదరిస్తుందా అన్నది కూడా అనుమానమే. ఈ కారణంగానే ఏకమవుతున్న విపక్షాలు ఎంతగా సంఘటితంగా ఉంటాయన్నది కూడా ముఖ్యం. ఎందుకంటే విపక్షాల ఐక్యత అనగానే ప్రధాని ఎవరన్న ప్రశ్న ముందుగా వస్తుంది. ఇకపోతే పార్లమెంట్ సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని మణిపూర్ విషయంలోనో,ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు విషయంలోనే ఆత్మరక్షణలో పడవేసినంత మాత్రాన మోడీని ఢీకొట్టినట్లుగా భావించరాదు. రాహుల్ బుధవారం మోడీని రావణుడితో పోల్చారు. మణిపూర్‌ను దేశంలో అంతర్భాగంగా గుర్తించడం లేదని అన్నారు. మోడీ ఎందుకు మణిపూర్ వెళ్లలేదో విమర్శించారు. ఇంతవరకు బాగానే ఉన్నా రాహుల్ కూడా తన సత్తాను చాటుకునే అవకాశం లేకుండా చేసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవిని వదులుకుని పార్టీని నడపలేని నేతగా అశక్తతను చాటుకున్నారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని మోడీ దాడి వుంటుంది. ఆ దాడిని ఎదుర్కొని ప్రజల పక్షాలన విపక్షాలు నిలబడతాయా అన్నది చూడాలి.

# మంత్రి ఆకస్మిక పర్యటన

**- ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగానే హోటల్లను నిర్వహించాలి - వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

సంగారెడ్డి

ఆందోల్ నియోజకవర్గంలోని చౌటకూర్ , జోగిపేట మండలాలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా చౌటుకూరు మండల కేంద్రం లో ఉన్నా హోటల్ లో స్థానిక నాయకులతో కలసి మాట్లాడారు. హోటల్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హోటల్‌లో తయారు చేస్తున్న వంటకా లను పరిశీలించారు . ఫుడ్ సేఫ్టీ నిబంధలను పాటించా లని నిర్వాహకులను కోరారు. నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ స్కూల్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , పోలీస్ స్టేషన్ నిర్మాణాల కోసం స్థల



పరిశీలన చేశారు. అనంతరం,సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కాలేజీ ప్రహరి గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. జేఎన్టీయూ విద్యార్థులకు మంత్రి సహకారంతో అందించిన 100 సైకిల్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సైకిల్ ను స్వయంగా నడిపి ఆనందం వ్యక్తం చేశారు .సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కాలేజీ లో అధునాతన ఆడిటోరియం ను , 200 ఫీట్ల టవర్ ను , అత్యాధునిక సైన్స్ ల్యాబ్ లను నిర్మిస్తున్నామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పర్యటనలో భాగంగా జోగిపేట లో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు . నిర్మాణ పనులను శర వేగంగా పూర్తి చేయాలనీ మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోగిపేట ఆర్డీఓ పాండు,మండల రెవెన్యూ అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ సంతకాలతో నయా దందా

**యజమాని ప్రమేయం లేకుండా వాహనాన్ని మన రాష్ట్రాలు దాటించిన ఆర్టీవో సిబ్బంది**

జగిత్యాల :

జగిత్యాల జిల్లా తాటిపెల్లి గ్రామంలో గల ఆర్టీవో రవాణా శాఖ కార్యాలయంలో డబ్బులు ఇస్తే ఏ పనైనా చేస్తారు అనడానికి ఓ నిలువెత్తు నిదర్శనంగా సంబంధిత వాహన యజమాని లేకుండానే (వెహికల్ ట్రాన్స్ఫర్) వాహన యజమాని పేరు మార్పిడి చేసి అక్రమాలలో మమ్మల్ని మించిన కార్యాలయం లేదంటూ వారి చాకచక్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ట్రాక్టర్ వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ **TS21B2284** కె.గలదానిని పొద్దుటూరి రవికుమార్ అనే ఓ వ్యక్తి వాహన యజమాని అయినటువంటి సోమేశ్వర్ వద్ద వాహన రిజిస్ట్రేషన్ కాగితాలను ట్రాక్టర్ ను పొలం పనులకై ఉపయోగించుకుంటానని నమ్మ పలికి తీరా ఓబడా ఏజెంట్ తో ఆర్టీవో కార్యాలయంలో ట్రాక్టర్ యజమాని సంతకాలు లేకుండానే సంబంధిత ఫారాలపై నామమాత్రంగా దొంగ సంతకాలు పెట్టి కౌంటర్ వద్ద సిబ్బందితో ఒప్పందం కుదుర్చుకొని వాహనాన్ని యజమాని సంతకాలు ఫోటో




ప్రమేయం లేకుండానే ఎన్ఓసి తీసి రాష్ట్రాన్ని దాటించేశారు. కొద్ది రోజుల తర్వాత నిజాన్ని పసిగట్టిన అసలైన వాహన యజమాని ఆన్లైన్లో పరిశీలించగా ఆర్టీవో కార్యాలయం జగిత్యాల నుండి వేరే రాష్ట్రానికి ఎన్ఓసీ తీసి వాహనాన్ని తరలించినట్లుగా వివరాలు తెలుసుకున్నాడు. దీనిపై సంబంధిత వాహన యజమాని సమాచార హక్కు చట్టం ద్వారా నిజాలు వెలికి తీసే క్రమంలో సోమేశ్వరుని బెదిరించే ప్రయత్నం చేశారు. వాహనం ఎలా తరలిపోయిందంటూ ప్రశ్నించగా సంబంధిత ఫైలును యజమానికి అప్పచెప్పారు. ఆ ఫైల్లో విస్తుపోయే నిజాలు బట్టబయలయ్యాయి. యజమాని సోమేశ్వర్ సంతకాలను ఫోర్జరీ చేసినట్టుగా పలు విషయాలు బహిర్గతమయ్యాయి. ఇట్టి ఫోర్జరీ తతంగాన్ని సంబంధిత కార్యాలయ డిటిఓ ను కలిసి చర్చించగా ఫోర్జరీ జరిగింది వాస్తవమేనని, ఇట్టి విషయానికి కారణమైన సిబ్బందిని విచారిస్తామంటూ, పోలీసు శాఖ వారిని కలిసి ఫిర్యాదు చేస్తామంటూ కాలయాపన చేయడం, సిబ్బందిని ఫోర్జరీ చేసిన వ్యక్తిని కాపాడడంలో ఓ వ్యూహమని, ఇంకా కొన్ని రోజుల్లో రిటైర్మెంట్ కు దగ్గర ఉన్న అధికారి ఫిర్యాదుదారుకు న్యాయం చేయకుండా చేతులు దులిపివేసుకునే ఆలోచనలో ఉన్నట్టు వాహన యజమాని సోమేశ్వర్ వాపోతున్నాడు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని యజమాని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

# తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలి: కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, జులై 24**

గురువారం వెల్దుర్తి మండలం కేంద్రంలోని కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను అడిగి తెలుసుకుని అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తుందని విద్యార్థులు ఎవరు కూడా డ్రాప్ అవుట్ కాకుండా పాఠశాలకు పంపించి ఉపాధ్యాయులకు సహకరించాలని నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాతలుగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు.

# తహసీల్దార్‌లపై నిరాధార ఆరోపణలు చేయొద్దు

## తహసీల్దార్ విక్రమ్



**తొలి సమయం వరంగల్ జూలై 24**

వరంగల్ నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనం లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన తహసీల్దార్‌ల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అయినవోలు తహసీల్దార్ విక్రమ్, మహమ్మద్ ఎక్బాల్, బండి నాగేశ్వరరావు, శ్రీనివాస్, నాయాబ్ తహసీల్దార్లు రంజిత్, నాగేంద్ర ప్రసాద్, సుమన్, ఎమ్మార్వో లు కీర్తన, దివాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విక్రమ్ మాట్లాడుతూ "గత 14 సంవత్సరాల నుంచి సర్వీస్ లో ఉన్నా, ఇప్పటివరకు ఏ ఒక్క ఆరోపణ కూడా లేదు. కానీ కొంతమంది PDF పత్రికల వారు నిరాధార కథనాలు ప్రచురిస్తూ మానసికంగా వేధిస్తున్నారు. బ్లాక్మెయిల్‌కు పాల్పడి, డబ్బు ఇవ్వాలని బెదిరింపులకు దిగుతున్నారు. ఇది అత్యంత దురదృష్టకరం. ప్రజలతో నిత్యం మమేకమయ్యే ఏకైక శాఖ రెవెన్యూ శాఖ. మాపై దుష్ప్రచారం జరగకుండా చూడాలని కోరుతున్నాను" అని స్పష్టం చేశారు.

# వరంగల్‌లో వర్షాల నేపథ్యంలో అధికారులకు అప్రమత్తతకు సూచించిన మంత్రి సురేఖ

**తొలి సమయం వరంగల్ జూలై 24**



వరంగల్ జిల్లావ్యాప్తంగా గత కొన్ని రోజులుగా విపరీతమైన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ జిల్లా అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గురువారం ఢిల్లీలో పర్యటనలో ఉన్న మంత్రి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ సహా అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సూచనలు అందించారు. "వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకూడదు. అవసరమైన చోట సహాయక చర్యలు చేపట్టాలి. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. వరద నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి," అని మంత్రి సురేఖ తెలిపారు. గ్రేటర్ వరంగల్‌తో పాటు జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాల నేపథ్యంలో, అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ



**తొలి సమయం దంతాలపల్లి జూలై 24 2025:**

దంతాలపల్లి మండలం బాలాజీ గార్డెన్స్ లో ఈరోజు ,ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్"పేదల భవితవ్యాన్ని మెరుగుపరచే పాలన అంటే కాంగ్రెస్ ప్రభుత్వం," అని పేర్కొన్నారుదంతాలపల్లి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 11 ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఆర్తిగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కళ్లలో ఆనందాన్ని నింపినది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. ప్రజా సంక్షేమ పాలనకు ఇది ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన 2,606 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇంకా కార్డులు పొందని వారు మీ సేవా కేంద్రాలు లేదా తహసీల్దార్ కార్యాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే సూచన ఇచ్చారు. ప్రత్యేకంగా మహిళల హక్కులకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతీ సంక్షేమ పథకాన్ని వారి పేర్ల మీద అమలు చేస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకతగా ఆయన వివరించారు. పేదల సంక్షేమానికి మాత్రమే కాదు, వ్యవసాయ రంగానికి కూడా ప్రభుత్వం నిండు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. 21 కోట్ల పంట రుణ మాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం ఉచిత పంపిణీ, సన్నలకు బోనస్ వంటి అనేక పథకాల ద్వారా పేద ప్రజలకు నిజమైన బలమిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వివరించారు. ప్రతిపక్షాలు ఆచితూచి విమర్శలు చేయాలని, వారి కళ్ళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల మధ్యన కూడా సంక్షేమాన్ని త్యాగం చేయని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, జిల్లా నేతలు,మండల నాయకులు,యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.